నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# భద్రాద్రి కొత్తగూడెం

శనివారం 21 అక్టోబర్ 2023 | SATURDAY, OCTOBER 21, 2023 | BHADRADRI KOTHAGUDEM | పేజీలు PAGES : 12




మాట్లాడుతున్న మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్

# ఓట్ ఫ్రం హోమ్

- వృద్ధులకు తొలిసారి అవకాశం కల్పించిన ఎన్నికల సంఘం
- వారి కోసం ప్రత్యేకంగా 12డీ ఫాంల జారీ ప్రక్రియ
- జిల్లాలో 36,053 మంది సీనియర్ సిటిజన్‌లకు అర్హత
- ఇందులో 16,761 మంది వృద్ధులు, 19,292 మంది దివ్యాంగులు
- సత్తుపల్లిలో అధికంగా 8,756 మందికి అవకాశం
- ఎన్నికల కమిషన్ నిర్ణయంపై హర్షం వ్యక్తం చేస్తున్న వృద్ధులు





ఏ ఎన్నికల్లోనైనా ఓటు హక్కు ఉన్న వారంతా సద్వినియోగం చేసుకోవాలనే ఉద్దేశంతో ఎన్నికలకు ముందు నుంచే కేంద్ర ఎన్నికల సంఘం విస్తృతంగా ప్రచారం చేస్తోంది. 18 ఏళ్లు నిండిన యువతను కొత్త ఓటరుగా నమోదు చేయడం.. జాబితాలో మార్పులు, చేర్పులు, మారుమూల గ్రామీణ ప్రాంతాల్లో ఈవీఎం యంత్రాల సహాయంతో ఓటు ఎలా వేయాలనే అంశాలనే అవగాహన కల్పించింది. ఈ క్రమంలోనే 80 ఏళ్లు పైబడిన వయసు వారందరూ ఇంటి నుంచే ఓటు వేసే విధంగా తొలిసారిగా వెసులుబాటు కల్పించింది. వయసు సహకరించకపోవడం.. అనారోగ్యంతో ఇంటికే పరిమితమై ఓటు వేయలేకపోయిన వారి కోసం ఈ విధానాన్ని తెచ్చింది. జిల్లాలో ఇంటి నుంచే ఓటు హక్కు వినియోగించుకునే అర్హత గల 36,053 మంది సీనియర్ సిటిజన్లకు ఇదో మంచి అవకాశంగా మారింది. అత్యధికంగా సత్తుపల్లిలో, తక్కువగా పాలేరులో 80 ఏళ్ల వయసు దాటిన వారున్నారు. శాసనసభ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు గుర్తుల కేటాయింపు తర్వాత వీరికి 12డీ ఫాంల ద్వారా దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం కల్పిస్తారు. ఈ నిర్ణయంతో జిల్లాలోని వృద్ధులు సంతోషం వ్యక్తం చేస్తుండగా.. ఓటింగ్ శాతం వందకు వంద జరుగుతుందని ఎన్నికల సంఘం భావిస్తోంది.

- కూసుమంచి, అక్టోబర్ 20

వివరాలు IV లో..



## యువత ఓట్లే కీలకం..

అభ్యర్థుల గెలుపోటములను నిర్దేశించేలా యువజన ఓట్లు

భద్రాద్రి జిల్లాలో అన్ని నియోజకవర్గాల్లోనూ వీరే అధికం

9,45,094 ఓటర్లలో 4,75,746 మంది మధ్య వయస్కులే

అందులోనూ కొత్తగూడెంలో అత్యధికంగా 1,17,058 మంది

IV లో..



# మార్కెట్ తరలిపోకుండా కావలి కాశా

- కార్మికులను కంటికి రెప్పలా కాపాడుకున్నా
- ఖమ్మం ఏఎంసీ అభివృద్ధికి రూ.10 కోట్లు మంజూరు చేశా
- రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్
- బీఆర్ఎస్‌కేవీ మార్కెట్ కమిటీ ఆత్మీయ సమ్మేళనం
- కాంగ్రెస్ పార్టీకి ఖమ్మం రెండో ప్రాధాన్యమేనని విమర్శ

వివరాలు 08 లో..

# నాయకులు సైనికుల్లా పనిచేయాలి

- బీఆర్ఎస్ విజయంతోనే అభివృద్ధి సాధ్యమని చాటిచెప్పాలి
- కేసీఆర్ ప్రకటించిన మ్యానిఫెస్టోపై ప్రజలకు అవగాహన కల్పించాలి
- బీఆర్ఎస్‌లో చేరికల సభలో ఎమ్మెల్సీ తాతా మధుసూదన్

వివరాలు 08 లో..



బీఆర్ఎస్‌లో చేరిన వారికి గులాబీ కండువా కప్పుతున్న ఎమ్మెల్సీ తాతా మధు, బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ తెల్లం

ఎమ్మెల్యే మెచ్చా సమక్షంలో పార్టీలో చేరిన జనసేన నాయకులు



# నియోజకవర్గ అభివృద్ధికి చేరికలే నిదర్శనం

- పథకాలకు ఆకర్షితులయ్యే ప్రజలు బీఆర్ఎస్‌లోకి వస్తున్నారు
- బీఆర్ఎస్‌లో చేరికల సభలో అశ్వారావుపేట ఎమ్మెల్యే మెచ్చా

8వ పేజీలో




మాట్లాడుతున్న ఖమ్మం ఎంపీ నామా నాగేశ్వరరావు, పక్కన వనమా

# వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే..

- కొత్తగూడెం నియోజకవర్గంలో మళ్లీ గెలిచేది 'వనమా'నే..
- వచ్చే నెల 5న జరిగే సీఎం సభకు ప్రజలు తరలిరావాలి
- సుజాతనగర్ ముఖ్య నేతల సమావేశంలో ఎంపీ నామా
- శ్రేణులు శక్తివంచన లేకుండా పనిచేయాలి: కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా

8